# Andhra Jyothi

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇంజనీర్లు, పీహెచ్డీలు

రాష్ట్ర పోలీసుశాఖలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇరవై ఐదు వేల మంది ఇంజనీర్లు పోటీపడుతున్నారు. నవంబర్ 6న పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించబోయే ప్రాథమిక పరీక్షకు 24వేల మంది బీ టెక్, వెయ్యి మంది ఎం టెక్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఆశ్చర్యకరంగా 15 మంది పీహెచ్డీ పట్టభద్రులు, ఎనిమిది వేల మంది ఎంబీఏ పూర్తిచేసిన వారు కూడా ఈ ఉద్యోగాలు ఆశిస్తున్నారు. బీ కాం, బీఎస్సీ పూర్తి చేసినవారు 43వేల మంది, బీఏ హోల్డర్లు 22వేల మంది ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేశారు. కేవలం ఇంటర్మీడియట్ అర్హత కలిగిన 4548కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇంజనీరింగ్, ఎంబీఏ, డిగ్రీ పూర్తిచేసిన 1.41లక్షల మంది పోటీ పడుతుండటం నిరుద్యోగ సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. అయితే ఇంటర్తో చదువు ఆపేసిన నిరుద్యోగులు ఈ స్థాయి పోటీలో తాము నెగ్గుతామా? అని సందేహపడుతున్నారు.